క్లుప్తంగా

మొబైల్ హెల్త్ క్యాంపు ప్రారంభం

300 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

కడ్తాల్: నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని.. ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధి చల్లంపల్లి గ్రామంలో ఫౌండేషన్ వన్ మెడీహాబ్ సంయుక్త ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య బృందం 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఆర్గానిక్ హెల్త్ కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చల్లా సురేందర్ రెడ్డి, మాధవరెడ్డి, తిరుపతిరెడ్డి, పర్వతాలు యాదవ్, నాయిని నరేందర్, అమర్నాథ్‌రెడ్డి, అశోక్, శ్రీశైలంగౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



మాట్లాడుతున్న ఏరియా కన్వీనర్ పెంటయ్య

ఆమనగల్లు: పడకల్ గ్రామ హమాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పడకల్ గ్రామంలో ఆదివారం సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. హమాలీ సంఘం అధ్యక్షుడిగా సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా రామస్వామి, ఉపాధ్యక్షుడిగా రాజు, కృష్ణయ్య, సహాయ కార్యదర్శిగా రాములు, సభ్యులుగా సత్తయ్య, కృష్ణయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ హమాలీల సమస్యలు పరిష్కరించాలని, 50 ఏళ్లు నిండిన హమాలీలకు రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న విశ్వనాథం దంపతులు

ఆమనగల్లు: మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులకు పట్టణానికి చెందిన దొంతు విశ్వనాథం దంపతులు చీరలు పంపిణీ చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పంచ పరివర్తనలో భాగంగా వారి నివాసంలో బొట్టుపెట్టి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు బావండ్ల అంజయ్య, చుక్క ఆనంద్, శ్రీశైలం, సిరి, యాదిరెడ్డి, సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన యువకుడికి ఆర్థిక సాయం

కడ్తాల్: మండల కేంద్రంలో కొన్ని రోజుల క్రితం చెన్నకేశవస్వామి రథోత్సవం సందర్భంగా చిన్నగౌడ్ గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం బాధితుడికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట జహంగీర్ తదితరులు ఉన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



జంగాచారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం నియోజక వర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మారోజు జంగాచారి ఎమ్మెల్యే కసిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు జంగాచారిని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, మాజీ ఎంపీపీ రఘురాములు, కాంగ్రెస్ నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, జగన్‌గౌడ్, జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి మహేశ్వరం సంతోషాచారి, నాయకులు శ్రీనివాస్, రూపేశ్, శ్రీనివాసాచారి, శివాచారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పలువురు నాయకులు

మాడ్గుల: స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ భవన్‌లో నాగిళ్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సురమల్ల సత్తయ్య తన అనుచరులతో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన మోసాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తానన్నారు. అంతేకాకుండా బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలు చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమళ్ల సుభాశ్, బీఆర్‌ఎస్ నాయకులు పగడాల రవి, బరిగెళ్ల రాములు, చలమంద గౌడ్, వరుణ్, మహేశ్, శ్రీను, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రదానం



క్రీడాకారులతో గ్రామ పెద్దలు

యాచారం: క్రీడాకారులను ప్రోత్సహిస్తామని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. మల్కీజ్‌గూడ గ్రామంలో నాలుగు రోజుల పాటు జరిగిన వాలీబాల్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో గెలుపొందిన జట్లకు శనివారం రాత్రి బహుమతులు ప్రదానం చేశారు. చింతపట్ల గ్రామం జట్టు మొదటి స్థానంలో నిలవగా, రెండో బహుమతి పీసీ తండా క్రీడాకారులు గెల్చుకున్నారు. ఈ సందర్భంగా మొదటి బహుమతిని మాజీ ఉప సర్పంచ్ లింగారెడ్డి రూ. 20,016 అందజేయగా, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు దేరంగుల శారదశంకర్ రెండో బహుమతి రూ.10,016లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేష్, గ్రామస్తులు బోడ అబ్బయ్య, గౌరవరం వెంకట్‌రెడ్డి, వరికుప్పల సుధాకర్, రాజశేఖర్, జంగయ్య, రాఘవేందర్, మహేష్, బీమాగ్రి, ఆర్గనైజర్స్ మధు, సతీష్, గౌతమ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



పూలు విక్రయిస్తున్న మహిళ



ప్రమిదలు విక్రయిస్తున్న వ్యాపారులు

దీపావళి సందడి

ఆమనగల్లు పట్టణంలో ఆదివారం దీపావళి సందడి మొదలైంది. స్థానిక మార్కెట్‌లో పూలు, ప్రమిదలు, బాణాసంచల విక్రయాలు జోరందుకున్నాయి. సెలవుదినం కావడంతో కొనుగోలుదారులతో పండగా సందడి కనిపించింది.

– ఆమనగల్లు

ఆలయాలకు పూజాసామగ్రి పంపిణీ



ఆలయాల నిర్వాహకులకు పూజాసామగ్రి అందిస్తున్న పాపిశెట్టి రాము

ఆమనగల్లు: మండలంలోని పలు దేవాలయాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా నిత్యపూజల నిమిత్తం పూజా సామగ్రిని పంపిణీ చేశారు. ఆమనగల్లులోని పలు దేవాలయాల్లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో దానధర్మ చారిటబుల్ ట్రస్టు సమకూర్చిన పూజా సామగ్రిని లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చిత్తరంజన్‌దాస్, శ్రీనునాయక్, యాదయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

జిల్లా కాంగ్రెస్ నాయకుడు సురేందర్‌రెడ్డి

కడ్తాల్: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు చల్లా సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వంపూగూడలో ఇళ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఆయన వెంట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్, మాజీ సర్పంచ్ నాయిని నరేందర్, తిరుపతిరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, జంగయ్య ఉన్నారు.